కాబట్టి పొగ త్రాగేవారికి పక్కన గూడా ఎక్కువ వుండకూడదు. సిగరెట్లు త్రాగే తల్లుల పిల్లలకు ఉబ్బస వ్యాధి రావటానికి అస్కారముంది. కాబట్టి సిగరెట్ త్రాగటము వీరికి ప్రమాదమే.

★ ఆస్త్మాతో బాధపడే వారు తాము ఇక ఎందుకు పనికి రామని, ఏ పని చేయలేమని నిరుత్సాహ పడుతుండటము మనము చూస్తుంటాము. వీరికి మీరు ఇచ్చే సలహా ఏమిటండి?

● ఇది ఒక ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ అండి. ఒక మామూలు మనిషి ఏ విధమయిన జీవితాన్ని గడుపుతా అదే విధమయిన జీవితాన్ని వీరు గడపవచ్చు. ఈ వ్యాధితో బాధపడుతూ ఒలంపిక్స్‌లో బంగారు పతకాలు సాధించిన అనేకమంది ఆటగాళ్ళు వున్నారు. పెద్ద పెద్ద పదవులలో వున్న అనేకమంది ఉబ్బస వ్యాధితో బాధపడుతున్నారు కాబట్టి వీరు నిరాశను తొలగించి మామూలు జీవితాన్ని కొనసాగించాలి! ప్రతి ఒక్కరు నియమాలను పాటిస్తూ, పీక్‌ఫ్లో మీటర్ ద్వారా తమ ఊపిరితిత్తుల యొక్క కెపాసిటిని పరీక్షించుకుంటూ డాక్టరు చెప్పిన మందులను సక్రమంగా వాడటం వల్ల ఆస్త్మా బారి నుండి తప్పించుకొని సుఖమయిన జీవితాన్ని సాగించవచ్చు.

డాక్టర్ ఆశిష్ బోఘాని
పల్మోనాలజిస్ట్
నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
పంజగుట్ట, హైదరాబాద్—482

కె.బి.ఆనంద్

## 'మయూరి' మహిళా పాఠకులకు ఇదో అందమైన శీర్షిక

# మీ 'అందమే మా ఆనందం'



టి.వి. రంగంలో విశేష కృషి చేసి, సినిమా రంగంలో భారతదేశంలోనే తొలి మహిళా చీఫ్ మేకప్ పర్సన్‌గా 'చంటి' మొదలైన చిత్రాల ద్వారా తన ప్రతిభను ప్రదర్శించుకున్న శ్రీమతి శోభాంత 'మయూరి' మహిళా పాఠకుల అందచందాలకు మెరుగులుదిద్దే విధంగా ప్రతివారం ప్రశ్నలకు సమాధానాలిస్తారు.

హైదరాబాద్ నల్లకుంటలో 'వాక్స్ బ్యూటీ పార్లర్' నిర్వహిస్తూ 60 మందికి పైగా యువతులకు శిక్షణ ఇచ్చి రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో బ్యూటీ పార్లర్ల ఏర్పాటుకు దోహదం చేసిన శ్రీమతి శోభాంత సూచనలు— సలహాలు మా మహిళా పాఠకులకు ఎంతో ఉపయోగ పడతాయని ఆశిస్తున్నాం.

ఈ శీర్షికకు ప్రశ్నలు పంపేవారు కింద ఇచ్చిన కూపన్‌ను తప్పనిసరిగా నింపి పంపాలి.

పి. శోభాంత,
వాక్స్ బ్యూటీ పార్లర్,
2–1–563, శంకర్‌మఠ్,
నల్లకుంట, హైదరాబాద్: 500 044.

పేరు: ..................................................

చిరునామా: ..................................................

..................................................

..................................................

..................................................

# దాత!

"ఒకటి...రెండు...మూడు..." అప్పుడే బేంక్ నించి తెచ్చిన పదిరూపాయలనోట్లని లెక్క పెట్టుకుంటున్నాడు లక్షాధికారి జగపతి.

"అయ్యా!..." నెమ్మదిగా జగపతిని పిల్చాడు అక్కడే కూర్చుని అతని పనిని గమనిస్తున్న వెంకయ్య.

"ఏవిటి?"... నోట్లు లెక్కపెట్టుకుంటూనే విరాగ్గా అడిగాడు.

"ఇంట్లో బియ్యం లేవయ్యా! పది రూపాయలుంటే ఇప్పించండయ్యా" చేతిలోని నోట్ల వంక ఆశగా చూస్తూ అడిగాడు వెంకయ్య.

"లేవురా! లేవు" విసుగ్గా కసురు కున్నాడు జగపతి.

"అదికాదు బాబయ్యా!... ఏదో చెప్పబోయాడు వెంకయ్య.

"ఈ డబ్బు తెచ్చింది మీ కందరికీ పంచిపెట్టడానికి కాదు. దేవస్థానం వారికి నిత్యాన్నదానానికి విరాళం ఇవ్వడానికి... పో అవతలకి... పొద్దున్నే వెధవ దరిద్రం..." విసుక్కుంటూ విసురుగా అక్కణ్ణుంచీ వెళ్ళిపోయాడు జగపతి. అతవలా వెళ్ళిపోవడంతో నిరాశగా వెనుదిరిగాడు వెంకయ్య.

వెంకయ్య ఆ ఇంట్లో పాతికేళ్ళ నుంచి పని చేస్తున్నాడు. అప్పట్నుంచీ ఇప్పటి వరకూ వాడి జీతంలో ఎదుగూ బొదుగూ లేదు. మారుతున్న కాలంతో, పెరుగుతున్న ధరలతో వాడి జీవితం పోటీపడలేక, వెంకయ్య అప్పుల పాలయ్యాడు.

పస్తులేని రోజులు వాడి జీవితంలో వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. వెంకయ పరిస్థితి పూర్తిగా తెలిసి కూడా, జగపతి జీతం పెంచలేదు. సరికదా ఎప్పుడడిగినా ఒక్క పైసా కూడా ఇవ్వడు. అలాంటి జగపతి రావు అనేక దేవాలయాలకి ఎన్నో విరాళాలిస్తూ ధర్మదాతగా ప్రసిద్ధికెక్కాడు.

అగస్త్యప్రగడ హేమంత
(రత్నమాల)